
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 29.0
కనిష్ఠం 22.2

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5

గురువారం 14 ఆగస్టు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.90 (308.7614)	2,69,445	2,28,141
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.90 (3.91)	13,254	13,254
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	170.8313 (39.5517)	3,45,381	3,63,339

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.230

పొడిగింపా.. ప్రత్యేక పాలనా?

- నేటితో ముగియనున్న పీఏసీఎస్‌ల పాలకవర్గాల గడువు
- ఎలాంటి సంకేతాలు వెలువరించని సహకార శాఖ
- ప్రభుత్వ నిర్ణయంపై నేతల్లో ఉత్కంఠ



సహకార సంఘాల పాలకవర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిన గడువు నేటితో ముగియనుంది. సహకార సంఘాలకు 2019లో ఎన్నికలు జరగగా, ఈ ఏడాది ఫిబ్రవరి 15 నాటికి పదవీకాలం పూర్తయింది. జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (డీసీసీబీ), జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)లకు ఈ నెల 17తో ముగుస్తుంది. అయితే సాధారణంగా ఐదేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి. అయితే ప్రభుత్వం ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా ఆరునెలలపాటు పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగిస్తూ వచ్చింది. ఆ సమయం కూడా పూర్తి కావడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

నల్లగొండ డీసీసీబీ పరిధిలో మొత్తం 107 పీఏసీఎస్‌లు ఉన్నాయి. వీటిలో నల్లగొండ జిల్లాలో 42, సూర్యాపేట జిల్లాలో 45, యాదాద్రి భువనగిరి జిల్లాలో 20వరకు ఉన్నాయి. ప్రభుత్వం విధించిన గడువు కూడా 2025 ఆగస్టు 14న ముగుస్తుంది. సహకార సంఘాలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సంకేతాలు వెలువడలేదు. అయితే ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఆరు నెలల ముందుగానే ప్రక్రియ మొదలుపెట్టాలి. ఈ మేరకు రాష్ట్ర సహకార ఎన్నికల రిజిస్ట్రార్ ఎన్నికల ప్రకటన విడుదల చేస్తారు. అయితే ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణపై ఎలాంటి ఉత్వర్వులు రాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా అని స్థానిక నేతల్లో ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ప్రభుత్వం పొడిగించిన గడువు పూర్తి కానుండటంతో సహకార సంఘాలపై ప్రభుత్వం నిర్ణయంకోసం నేతలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలోనూ ప్రభుత్వం చివరి నిమిషంలో నిర్ణయం వెలువరించింది. ఈ సారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని నేతలు ఎదురుచూస్తున్నారు. అయితే ఆగస్టు 15న పీఏసీఎస్ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేయాలి. ప్రభుత్వం పొడిగించిన గడువు ముగుస్తుండటంతో జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం దక్కుతుందా? లేదా? అన్నది స్థానికంగా ఆసక్తి నెలకొంది.

నామినేటెడ్ వైపు ప్రభుత్వం అడుగులు

స్థానిక సంస్థల్లో భాగంగా గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మునిసిపాలిటీల అనంతరం సహకార సంఘాల ఎన్నికలను నేతలు కీలకంగా భావిస్తారు. డీసీసీబీ, డీసీఎంఎస్ పదవులు ఉమ్మడి జిల్లాల్లో కీలకమైనవి. వీటికోసం హేమాహేమీలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తారు. వీటి ఎన్నిలకపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందేలా వ్యూహాలు రచిస్తూ, ఈ కీలక పదవులను చేజిక్కించుకునేందుకు రాజకీయంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తారు. ఓటింగ్ విధానం నుంచి ఛైర్మన్ల ఎంపిక వరకు అన్ని కూడా అధిష్ఠానం పెద్దలే చూస్తారు. ఇలాంటి స్థానిక సంస్థల్లోని కీలక పదవుల భర్తీపై ప్రభుత్వం తర్జనభర్జన చేస్తోంది. ప్రభుత్వం జిల్లాల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను నామినేటెడ్ విధానంలో భర్తీ చేస్తుంది. ఈ పదవులను స్థానికంగా.


మిగతా 8వ పేజీలో

సహకార ఎన్నికలకు సన్నాహాలు

సహకార సంఘాల ఎన్నికలు ఎప్పుడొచ్చినా తమ సత్తాను చాటుకునేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. డీసీసీబీ పరిధిలోని పలు పీఏసీఎస్‌ల్లో వామపక్ష పార్టీల ప్రాబల్యం కూడా ఉంది. ఈ నేపథ్యంలో సీపీఎం, సీపీఐ కూడా ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిస్తున్నాయి. అయితే ఈసారి జరిగే ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకోవాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి.

వానొచ్చె.. వరదొచ్చె..

జిల్లాలో కురుస్తున్న వాన.. ఉధృతంగా మూసీ ● జిల్లా ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



వలిగొండలో ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

యాదాద్రి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం సగటున 2సెం.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జిల్లా ప్రజలను యంత్రాంగం అప్రమత్తం చేసింది. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. రుద్రవెల్లి-జూలూరు బ్రిడ్జి వద్ద, సంగెం-బొల్లెపల్లి బ్రిడ్జి వద్ద మూసీ పరవళ్లు తొక్కుతోంది. దీంతో రాకపోకలు నిలిపివేసి, భారీకేడ్లను ఏర్పాటు చేశారు.

వర్ష బీభత్సాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

భువనగిరి టౌన్: వర్షాలు, వర్ష బీభత్సాన్ని ఎదుర్కొనేందుకు భువనగిరి మునిసిపాలిటీ సిద్ధంగా ఉందని కమిషనర్ జి.రామలింగం తెలిపారు. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని, వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు అందిన వెంటనే సిబ్బంది స్పందించాలని సూచించారు. ఈ మేరకు మూడు బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాలతో కలిగే ఇబ్బందులను కంట్రోల్ రూమ్ సెల్:8247820991, 9398718044కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందిన వెంటనే ప్రత్యేక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుంటాయన్నారు. అలాగే నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణకు మునిసిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో

రాష్ట్రంలోనే ద్వితీయస్థానం

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ద్వితీయ స్థానంలో ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఇళ్ల నమూనాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఆలేరు నియోజకవర్గానికే 3,700 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల వేగవంతంలో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్‌రావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, మండలస్థాయి అధికారుల కృషి అభినందనీయమన్నారు. డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ ఛైర్మన్ అయినాల చైతన్యమహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, గుట్ట మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, అరుణ రాజేష్, ముక్కెర్ల మల్లేశం, నాయకులు బందారపు భిక్షపతిగౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

రాజాపేట: రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని బీర్ల అయిలయ్య అన్నారు. రాజాపేటలో ప్రాథమిక సహకార సంఘ భవనం, గోదామును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ జ్యోతి, సహకార సంఘం ఛైర్మన్ చింతలపురి భాస్కర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ కాకల్ల ఉపేందర్, డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, జెల్ల భిక్షపతి పాల్గొన్నారు.

డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

● అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి



ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు

భువనగిరి (కలెక్టరేట్), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం మిషన్ పరివర్తన్‌లో భాగంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' 5వ వార్షికోత్సవం సందర్భంగా డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై ప్రతిఒక్కరూ పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలను ఎక్కడికక్కడే వివరించాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసగా మారిన వారికి డీఅడిక్షన్ సెంటర్లలో కౌన్సిలింగ్‌తో కూడిన చికిత్స అందజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా చూడాలన్నారు. అలాంటి వారిని గుర్తించి టోల్ ఫ్రీ నెం:14446కు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.జయమ్మ, జిల్లా సంక్షేమాధికారి కే.నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో జగన్మోహన్‌ప్రసాద్, పౌర సరఫరాల శాఖాధికారి రోజారాణి, మత్స్య శాఖాధికారి జయరాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ , ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ ప్రవాహం పెరిగే అవకాశం

● వాగులు దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ● కలెక్టర్ హనుమంతరావు ● మూసీ ఉధృతిని పరిశీలించిన కలెక్టర్



వలిగొండ మండలం సంగెం వద్ద మూసీని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మూసీ ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున, వాగులు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని సంగెం గ్రామ సమీపంలో మూసీ వరద ఉధృతిని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం వరకు కల్వర్టు పైనుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపి వేసినట్లు తెలిపారు. వరద ఉధృతి తగ్గినప్పటికీ హైదరాబాద్‌లో కురుస్తున్న భారీవర్షాలకు మళ్లీ ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, వాగులు దాటేటప్పుడు నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం మండలంలోని వెల్వర్తి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. సబ్‌సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ అనూష గైర్హాజరైనందున షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ప్రతీ నెల వెల్వర్తి పీహెచ్‌సీ పరిధిలో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. గ్రామ పరిధిలో అసంపూర్తిగా ఉన్న పల్లె దవాఖాన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పరివాహకంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ● భూదాన్‌పోచంపల్లి, వలిగొండ మండలాల్లో వరద ప్రవాహ పరిశీలన

భూదాన్‌పోచంపల్లి, వలిగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు-రుద్రవెల్లి గ్రామాల మధ్య, వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ వరద ఉధృతిని పరిశీలించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని కాజ్‌వేలు, వాగులు, బ్రిడ్జీలపై రాకపోకల విషయంపై అప్రమత్తంగా ఉంటూ డైవర్షన్ ఏర్పాటును పక్కాగా నిర్వహించాలన్నారు. వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరినీ అనుమతించ వద్దని అధికారులను ఆదేశించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటిలో వెళ్లకుండా చూడాలని, రోడ్డు దాటడం లాంటివి చేసి, ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ఎక్కడ ఏం జరిగినా సమాచారం వెంటనే చేరాలా చూడాలన్నారు. ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తినష్టం, మూగజీవాల ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ఆయనవెంట అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవోలు రాపర్తి భాస్కర్, జలంధర్‌రెడ్డి, చౌటుప్పల్ రూరల్, రామన్నపేట, వలిగొండ సీఐలు రాములు, వెంకటేశ్వర్లు యుగేందర్ గౌడ్, ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎండీ రఫీ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు-రుద్రవెల్లి మూసీ బ్రిడ్జి వద్ద వరద ఉధృతి పరిస్థితిపై అధికారులతో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

పంటలు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దు

● ఐసీఎం ప్రోగ్రాం డైరెక్టర్ శ్యామ్‌కుమార్

మోత్కూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (ఐసీఎం) ప్రోగ్రాం డైరెక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. మోత్కూరు మండలకేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం గోదాంలో బుధవారం రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పంటలు చేతికి వచ్చిన వెంటనే రైతులు నిల్వ చేసుకునే అవకాశం లేకనో, డబ్బులు అవసరం ఉండో తక్కువ ధర ఉన్నా విక్రయించి నష్టపోతున్నారన్నారు. ఇకముందు అలా జరగకుండా గిట్టుబాటు ధర లభించినప్పుడే విక్రయించేలా ఉత్పత్తులు నిల్వ చేసుకోవడానికి ఎక్కడికక్కడ కేంద్ర ప్రభుత్వం వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ (డబ్ల్యూడీఆర్ఏ)లో భాగంగా గోదాంలు నిర్మించిందన్నారు. ఈప్రాంత రైతులు అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలోని వేర్‌హౌస్ గోదాముల్లో నామమాత్రపు రుసుంతో నిల్వ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రైతులకు శిక్షణ కిట్లు, మెటీరియల్, రూ.300 ఉపకార వేతనం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామనర్సయ్య, గోదాం మేనేజరు వీరబాబు, సంఘం సీఈవో కె.వరలక్ష్మి, వైస్‌ఛైర్మన్ బండ పద్మ, డైరెక్టర్లు జిట్ట లక్ష్మయ్య, స్వామి, ముత్తయ్య, రాములు, మల్లయ్య, సుజాత, రైతులు సత్యనారాయణ, మధు, శ్రీశైలం, కృష్ణారెడ్డి, జోజయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌కుమార్

పింఛన్ల పెంపు హామీ ఏమైంది ?

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆలేరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వస్తే చేయూత పెన్షన్‌దారులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 20నెలల గడుస్తున్నా పింఛన్ల పెంపు ఏమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం ఆలేరులో జరిగిన చేయూత పెన్షన్‌దారుల నియోజకవర్గ స్థాయి సన్నాహక సభలో పాల్గొని మాట్లాడారు. పింఛన్లు పెంచకపోవడం పెన్షన్‌దారులను మోసం చేయడమే అవుతుందన్నారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన నిర్వహిస్తున్నామని, ప్రతీ గ్రామం నుంచి పెన్షన్‌దారులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. వీహెచ్‌పీఎస్ నేత సిద్ధారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు లోడి ధనుంజయగౌడ్, గుజ్జ అశోక్, జహంగీర్, ఎండీ ఉస్మాన్, సత్తయ్య, కవిత, లక్ష్మి, అనిత, మహేందర్, నల్ల చంద్రస్వామి, దుబ్బరామకృష్ణ, కందుల శంకర్ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమించాలి

● ప్రజా సంఘాల నాయకులు



ఆందోళనలో పాల్గొన్న నాయకులు

భువనగిరి గంజ్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా వేర్వేరుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమెరికా టారిఫ్‌ల పేరుతో మన వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, కల్లూరి మల్లేషం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, మాయ కృష్ణ పాల్గొన్నారు.

జాతీయ వాదులతోనే దేశ భవిష్యత్

భువనగిరి టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ వాదులతోనే దేశ భవిష్యత్ పదిలంగా ఉంటుందని ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్ అన్నారు. బీజేపీ హర్‌ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బుధవారం భువనగిరిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. దేశ విభజన గాయాలు నేటికీ భారతీయులను వెంటాడుతున్నాయని, విభజనకు కారణం కాంగ్రెస్ పార్టీనేనని, చరిత్ర చెబుతున్న సాక్ష్యాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతీ భారతీయుడు ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, తిరంగా యాత్ర జిల్లా, పట్టణ కన్వీనర్లు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, కానుకుంట్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, బీజేపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తర్నపురం బలరాం, ఉడుత భాస్కర్, ఆర్ కృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

భువనగిరి గంజ్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మూడో రోజూ కొనసాగాయి. విద్యారంగంలో నూతన విద్యా విధానాన్ని మేడబోయిన మమత, నాగరాజు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మేడబోయిన మమత, కల్లూరి మల్లేషం, లావుడియా రాజు, వేముల నాగరాజు, తీగల శ్రీనివాస్, నేహాల్, జగన్, కార్తీక్, భవాని, శంకర్, గాయిత్రి, రాణి, నరేందర్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శునక బెడద.. అప్రమత్తత ఎలా?

● వీధి కుక్కలపై సుమోటోగా స్పందించిన సుప్రీంకోర్టు ● దేశవ్యాప్తంగా చర్చ ● పెంపుడు కుక్కలతో అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



మిర్యాలగూడ పట్టణంలోని ఓ వీధిలో తిరుగుతున్న కుక్కలు

దేశ రాజధానిలో పెరిగిన వీధి కుక్కల బెడదపై సుమోటోగా స్పందించిన దేశ అత్యున్నత న్యాయస్థానం కుక్కలు కనిపించకుండా చేయాలని అధికారులను ఆదేశించింది. వాటన్నింటినీ తక్షణమే షెల్టర్లకు తరలించాలని పేర్కొంది. తరలింపు ప్రక్రియకు అడ్డుపడే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ సూచించింది. కుక్క కాటుతో వ్యాపించే రేబిస్ వ్యాధితో ఆత్మీయులను కోల్పోయిన వారికి తెచ్చి కుటుంబ సభ్యులకు జంతు ప్రేమికులు అందించగలరా..? అని కూడా ప్రశ్నించింది. ముంబైలో 90వేలకు పైగా కుక్కలు, బెంగళూరులో 70వేలకు పైగా ఉండగా, రాష్ట్రంలో 4లక్షల కుక్కలు ఉన్నట్లు సమాచారం. (ప్రభుత్వం హైకోర్టుకు తెలిపిన వివరాల ప్రకారం కుక్కల సంఖ్య 3,79,156). 2024లో దేశవ్యాప్తంగా 37లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. రేబిస్ కారణంగా ప్రతిఏటా 22వేల మంది చనిపోతున్నారు.

● (ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

రేబిస్ ఒక్కటే కాదు సుమా..

కుక్కకాటుకు చెప్పు దెబ్బ అనే సామెత నానుడిలో ఉన్నా.. కుక్క కరిస్తే బొడ్డు సుట్టూ సూదు వేయించుకునే వారు. కానీ మానవ మందుల తరహాలోనే కుక్కల మెడిసిన్ తయారీలోనే మార్పులు వస్తున్నాయి. అయితే కుక్క కరవడం కారణంగా రేబిస్ వ్యాధి మాత్రమే సోకుతుందనుకోవడం సరికాదంటున్నారు వెటర్నరీ వైద్యులు. కేనైన్ డిస్టెంపర్, పార్వో, ఇతర బ్యాక్టీరియల్స్ వైరల్స్ సోకే ప్రమాదముందంటున్నారు.

ఏబీసీ కార్యక్రమాలతో..

కుక్కల సంఖ్య నియంత్రించేందుకు ప్రభుత్వం యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కార్యక్రమాలు అమలు చేస్తోంది. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ యాక్ట్(1960)ను అనుసరించి కుక్కలకు శస్త్రచికిత్స (న్యూటరైజేషన్) చేసి వ్యాక్సినేషన్ చేస్తారు. కుక్కల సంఖ్యను సరళీకృతంగా నియంత్రించేందుకు చేపట్టిన ఈ విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది.

స్థానిక సంస్థలకు బాధ్యతలు

కుక్కల నియంత్రణ చర్యలు కొనసాగిస్తూనే ఉంది భారత ప్రభుత్వం. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన సంస్థలతో పాటు శునక నియంత్రణ బాధ్యతలను స్థానిక సంస్థలకు అప్పగించింది. కార్పొరేషన్లతో పాటు మునిసిపల్ కేంద్రాలు, గ్రామపంచాయతీలు కుక్కల నియంత్రణకు జనరల్ ఫండ్ వినియోగంతో చర్యలు చేపడుతున్నారు. కుక్కల సంరక్షణ, నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర చెప్పుకోదగినదే.

అప్రమత్తంగా ఉండాల్సిందే..

ఇటీవల కాలంలో పెట్ ప్రేమికులు పెరుగుతున్నారు. అయితే ఆయా జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముందంటున్నారు పశు వైద్యులు. శ్వాసకోస వ్యాధితో ఇబ్బంది పడేవారు కుక్కలకు వీలైనంత దూరంగా ఉండాలంటున్నారు. చిన్నపిల్లలను కుక్కలకు దూరంగా ఉంచాలని, పెంపుడు కుక్కే కదా అని పిల్లలు పెట్టిన తరుణంలో తల్లి కుక్క వద్దకు నేరుగా వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా కుక్కలకు వ్యాక్సిన్లు, నట్టల మందులు వేయించడంతో పాటు బయట కుక్కలను కలవనీయొద్దంటున్నారు. కాలక్షేపానికి కుక్కలను పెంచుకోవద్దని సూచిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో శునకాలు ఎక్కువే

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శునక బెడద అధికంగానే ఉంది. యాదాద్రి జిల్లాలో 19 నెలల్లో 16,612 మందికి కుక్క కాటు బారిన పడినట్లు లెక్కలు చూపుతుండగా, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో నమోదైన కేసుల వివరాలు అస్పష్టంగా ఉన్నాయి. మిర్యాలగూడ వెటర్నరీ హాస్పటల్ పరిధిలో 999 కుక్కలున్నట్లు వైద్యులు తెలిపారు. నమోదవుతున్న కుక్క కాటు కేసుల్లో అత్యధికులు చిన్నపిల్లలే కావడం ఆందోళన కలిగించే విషయమే. సందులు, గొందుల్లో పదుల సంఖ్యలో సంచరిస్తున్న వీధి కుక్కలు ఒంటరిగా వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. రహదారిలో వెళ్తున్న ద్విచక్ర వాహన దారులను కరుస్తూ, కార్లపై ఎగబడుతూ భయాందోళనలు కలిగిస్తున్నాయి.





అప్రమత్తంగా ఉండాల్సిందే



కుక్కల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాల్సిందే. వీధి కుక్కలు గుంపులుగా ఉంటే అటుగా వెళ్లొద్దు. పొరపాటున కుక్క కాటుకు గురైతే డెటాల్ లేదా సబ్బుతో శుభ్రం చేసుకుని, వెంటనే వైద్యుడిని కలిసి చికిత్స తీసుకోవాలి. పెట్ డాగ్స్‌ను పెంచుకునే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. వాటిని ఆరోగ్యంగా ఉంచుకో వాలి. యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేయించి చేతులు దులుపుకోకుండా వాటి పెంపకం పట్ల అవగాహన పెంచుకోవాలి. కుక్క కాటుతో రేబిస్ మాత్రమే కాకుండా ఇతర వ్యాధులు ప్రబలే ఆస్కారముంది.

● శంకర్‌రావు, వెటర్నరీ డాక్టర్, మిర్యాలగూడ.

కుక్కల నియంత్రణకు చర్యలు



పట్టణంలో కుక్కల బెడద అధికంగానే ఉంది. అన్ని వార్డుల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో డాగ్ క్యాచర్స్‌ను పిలిపించి వ్యాక్సినేషన్ చేయిస్తున్నాం. ప్రతీ మూడు మాసాలకోసారి ఈ ప్రక్రియ సాగుతుంది. ప్రజలు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా కాలనీలో వీధి కుక్కలు ఎక్కువగా ఉంటే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలి. పెంపుడు కుక్కలు పెంచుకునే యజమానులు జంతు చట్టాలను అనుసరించాలి.

● గణవేణి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



కేతేపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ జాగృతి నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని బీమారం గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అంతకుముందు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బీమారం మాజీ సర్పంచ్ బడుగుల శ్రీనివాసయాదవ్, పార్టీ నాయకులు బీ.సురేష్, బీ.నాగేశ్వరరావు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచకపోవడం నమ్మించి మోసం చేయడమేనన్నారు. సాగు అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో లేకుండా పోయిందన్నారు.

ఎంజీయూ స్నాతకోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ అల్తాఫ్‌హుస్సేన్

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సెప్టెంబరులో నిర్వహించే స్నాతకోత్సవానికి హాజరు కావాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరినట్లు ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించిన నివేదికను వీసీ అందజేశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వీసీ వెంట రిజిస్ట్రార్ అల్వాల రవి, సీఈవో జీ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌ను సందర్శించిన హౌసింగ్ సీఈ



బుద్ధవనంలో కుటుంబసభ్యులతో హౌసింగ్ సీఈ చైతన్యకుమార్

నాగార్జునసాగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హౌసింగ్ శాఖ సీఈ చైతన్య కుమార్ కుటుంబ సమేతంగా ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను బుధవారం సందర్శించారు. నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన సాగర్‌కు చేరుకున్నారు. సాగర్‌లోని ప్రధానం డ్యాం, డ్యాలరీ, జలవిద్యుత్ కేంద్రం, నాగార్జునకొండ, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం విశేషాలను పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ వారికి వివరించారు. కార్యక్రమంలో బుద్ధవనం ఈవో శాసన, మేనేజర్ రవిచంద్ర, జిల్లా హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఈ నాగేందర్, ఏఈ మేఘన, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్-15 బాలబాలికల పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 2010 జనవరి 1 నుంచి 2013 మధ్యలో జన్మించిన బాలబాలికలు అర్హులని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుబాటి విమల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో పాల్గొనేలా పీఈటీలు చొరవ తీసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9948987026 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మట్టపల్లి ఆలయం ఆవరణలోకి నీరు



మట్టపల్లి ఆలయ ఆవరణలో చేరుతున్న లీకేజీ నీరు

మఠంపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం ఆవరణలోకి అడుగు మేర నీరు చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద వస్తుండటంతో క్రస్ట్‌గేట్లను ఎత్తి లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆ నీరంతా పులిచింతల ప్రాజెక్టుకు వస్తోంది. దీంతో ప్రాజెక్టులో నీటినిల్వలు గరిష్ఠస్థాయికి చేరాయి. ఈ క్రమంలో ఆలయం ఆవరణలోకి కరకట్ట నుంచి లీకవుతూ నీరు వచ్చి చేరుతోంది.

36 టీఎంసీలు నీటి నిల్వ ఉంటే...

పులిచింతల ప్రాజెక్టుకు వరద క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టులో 32 టీఎంసీ నీటి నిల్వ ఉంటే పుష్కర ఘాట్లు, ఆలయ మెట్లు మునుగుతాయి. 36 టీఎంసీలు నీటినిల్వ చేస్తే ఆలయం చుట్టూ నిర్మించిన కరకట్ట ద్వారా లీకవుతూ వరద నీరు ఆవరణలోకి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 39 టీఎంసీ నీటి నిల్వ ఉంది. దీంతో దేవాలయం వద్ద కరకట్టకు సుమారు ఏడు అడుగుల మేర నీరు చేరింది. దీంతో ఆలయ ప్రాంగణంలోకి అడుగు మేర వరద నీరు చేరింది. ఈ నీటిని ఆలయ నిర్వాహకులు రెండు మోటర్ల ద్వారా బయటకు పంపిస్తున్నారు.

నాలుగేళ్ల కిందట

మట్టపల్లి ఆలయానికి మరోసారి వరద ముప్పు తప్పదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. 2020లో వరదలకు గర్భగుడి గుహ సగం వరకు నీరు చేరింది. ఆగస్టు 12 నుంచి 26వరకు మట్టపల్లి ఆలయం వరదకు గురికాగా నాలుగు రోజుల పాటు స్వామివారు నీటిలో మునిగిపోగా పూజరులు, అర్చకులు మెడ వరకు చేరిన నీటినిల్వలో నడుస్తూ గర్భగుడిలోకి వెళ్లి అర్జిత సేవలు పూర్తి చేశారు. మరోసారి ఆ ప్రమాదం పొంచి ఉందన్న భయాందోళన స్థానికుల్లో నెలకొంది.

పోస్టుమాస్టర్‌పై కేసు నమోదు

అడ్డగూడూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : డిపాజిటర్లను మోసం చేసిన పోస్ట్‌మాస్టర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన మాలోతు దుర్గాప్రసాద్ అడ్డగూడూరు మం డలంలోని డీ రేపాక గ్రామ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా పనిచేశాడు. 2022 నుంచి అక్టోబరు 17 నుంచి 2023 వరకు విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో ఐదుగురికి సంబంధించిన రూ.53 వేల డిపాజిట్లను సొంత అవసరాలకు వాడుకుని వారిని మోసగించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యాదగిరిగుట్టకు ఎన్డీఆర్ఎఫ్ బృందం



పరికరాలను సిద్ధం చేసుకుంటున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

యాదగిరిగుట్ట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో యాదాద్రిభువనగిరి జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున సుశిక్షితులైన ఎన్డీఆర్ఎఫ్ సహాయ బృందం మూడు రోజుల పాటు యాదగిరిగుట్టలో సేవలు అందించనుంది. ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోన్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో అగ్నిమాపక కేంద్రానికి బుధవారం ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు నిర్వహణ) బృందం చేరుకుంది. యాదగిరిగుట్ట దేవస్థాన పాత గోశాల ప్రాంగణంలోని అగ్రిమాపక కేంద్రంలో ఈ బృందానికి ఏర్పాట్లుచేశారు. ఈ బృందంలో ఇద్దరు స్టేషన్ ఫైర్ అధికారులు, నలుగురు లీడింగ్ ఫైర్‌మన్లు, 14 మంది ఫైర్‌మన్లు ఉన్నారు. వీరంతా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే యంత్ర పరికరాలతో శిక్షణ పొందారు. విపత్తులను ఎదుర్కొనేందుకు సిబ్బందికి కావాల్సిన అత్యాధునిక పరికరాలు కేంద్రానికి చేరుకున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి కే. మధుసూదన్‌రావు తెలిపారు. ఇందులో ఎక్యూమట్స్, రెండు రెస్క్యూ బోట్లు, రెస్క్యూరోప్స్, లైఫ్ జాకెట్స్, విక్టిమ్ లోకేటింగ్ కెమెరా, కట్టర్లు, రెండు ఎన్డీఆర్ఎఫ్ వాహనాలతోపాటు ఆధునిక పరికరాలు వచ్చినట్లు వివరించారు. వరద నీటిలో ధరించేందుకు వాటర్ ప్రూఫ్ జాకెట్లు, ట్రౌజర్లు, బెర్ముడా, డుంగారి డ్రెస్, ఎల్ఈడీ హెడ్‌లైట్‌తో కూడిన హెల్మెట్, ఫేస్ షీల్డ్, మాస్కు వంటి అధునాతన పరికరాలు ప్రత్యేకంగా సిబ్బంది కోసం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలకు సంబంధించిన సమాచారం సమీపంలో ఫైర్ స్టేషన్లకు అందించాలని కోరారు. సమాచారం అందించేందుకు ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండి బృందం సేవలు వినియోగించుకోవాలన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు



గుట్టలో కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో బుధవారం నిత్యపూజలు వైభవంగా నిర్వహించారు. స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను అభిషేకించి తులసీదళాలతో సహస్రనామార్చనలు చేశారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి నిత్యతిరుకల్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం, అంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యపూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో రుద్రహవనం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.15,69,845 ఆదాయం సమకూరినట్లు ఈవో వెంకట్రావు తెలిపారు.

మట్టపల్లిలో వైభవంగా

మఠంపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనృసింహుని ఆలయంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం విశేష అర్చనలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అష్టోత్తర నామార్చనలు సుదర్శన హోమాలు చేపట్టారు. ఆంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన జరిగింది. నిత్యకల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. క్షేత్రంలోని శివాలయంలోనూ ఏకాదశ రుద్రాభిషేకం, పూజలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు పాల్గొన్నారు.

నాట్లు వేస్తూ ..గుండెపోటుకు గురై..



రామారావు మృతదేహం

కోదాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పొలంలో నారు వేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని దోరకుంట గ్రామంలో జరిగింది. రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గోలి రామారావు(46) గ్రామశివారులోని పొలానికి నారు వేసేందుకు వెళ్లాడు. పొలంలో నారు వేస్తుండగానే గుండెపోటుకు గురై పొలంలో పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత అక్కడికి వెళ్లిన స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రామారావు భార్య పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పద్మయ్య (ఫైల్‌ఫొటో)

తుంగతుర్తి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగింది. ఎస్ఐ కాంత్రికుమార్ తెలిపిన వివరాల ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన బుర్ర పద్మయ్య(62) సోమవారం తుంగతుర్తికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. అన్నారం ఎక్స్‌రోడ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పద్మయ్యకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నల్లగొండ క్రైం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. గడియారం సెంటర్‌లో బుధవారం సాయంత్రం ఓ సెల్‌ఫోన్ దుకాణం వద్ద 45 నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్నిగుర్తించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు నల్లగొండ వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో సెల్‌నెంబర్ 8712670141, ఎస్ఐ సెల్ నెంబర్ 8096849380, స్టేషన్ ఫోన్ నెంబర్ 8712531330కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆత్మకూరు(ఎస్), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం పాతసూర్యాపేట గ్రామంలో మంగళవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఎడవల్లి మల్లయ్య ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో నిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు మేల్కొని బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపటిలోనే ఇంటితో పాటు వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం పూర్తిగా కాలి బూడిదయ్యాయి. బుధవారం సమాచారం తెలుసుకున్న ఆర్డీవో వేణుమాధవ్, తహసీల్దార్ అమీన్‌సింగ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడికి 45 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్‌రెడ్డి, యాకుబ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి



బొమ్మకల్లులో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ శివాజీ, డీఈ శ్రీనివాసాచారి, డీఈ కృష్ణారావు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ సరఫరాలో ఏర్పడే సమస్యలను పరిష్కరించడంతో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీ.శివాజీ సూచించారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, మాడ్గులపల్లి మండలాల పరిధిలోని సబ్‌స్టేషన్లను డీఈ శ్రీనివాసాచారితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బ ంది ప్రతిష్టాత్మకంగా వ్యవహరించి విద్యుత్ సరఫరాను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలన్నారు. బ్రేక్‌డౌన్ సందర్భంలో వినియోగదారులకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా సమష్టి కృషితో పనిచేయాలన్నారు. అవసరమైన సామాగ్రిని సైతం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షంలో విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలగడప వద్ద మూసీనది ప్రవాహాన్ని పరిశీలించి, వరద తీవ్రత మరింతగా పెరిగితే విద్యుత్ సరఫరాలో ఏర్పడే ఇబ్బందులు, గతంలో జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను నెలరోజుల్లో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట టెక్నికల్ డీఈ కృష్ణారావు, ఏడీఈలు రవీందర్‌రెడ్డి, రవికుమార్, ఏఈలు మణిదీప్, అమర్‌సింగ్, మహేష్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

వరికోత మిషన్ చోరీ యత్నం

చిలుకూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని సీతారాంపురం గుట్టలో వరికోత మిషన్ చోరీకి యత్నించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత యాసంగి సీజన్‌లో వరికోతల కోసం వచ్చిన చైన్‌మిషన్ మరమ్మతులకు గురికావడంతో కోదాడ-జడ్చర్ల రహదారికి సమీపంలోని సీతారాంపురం గుట్టలో ఉంచారు. జనసంచారం తక్కువగా ఉండటంతో బుధవారం రాత్రి వరికోత మిషన్‌ను చోరీ చేసేందుకు క్రేన్, ట్రాలీ ఆటోతో చేరుకున్న నిందితులు వరి కోత మిషన్ భాగాలను విడగొట్టే సమయంలో సమీపంలోని రైతులు గమనించారు. ఆ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేసినట్లు ఎస్ఐ తెలిపారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని క్రేన్, ట్రాలీ ఆటోలను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

నవ్య
కుటుంబ కదంబం
గురువారం
14 ఆగస్టు 2025






"విదేశీయుల పాలన నుంచి భారతదేశ విముక్తి లక్ష్యంగా సాగిన పోరాటాలు, ఉద్యమాలు, మహనీయుల త్యాగాల ఫలితం ఈనాడు మనమంతా అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు. తెలుగు నేల మీద సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమం కలగలిసి... మానవీయ విలువలకు పట్టంకట్టిన అద్భుతమైన కాలం అది. ఆ మహత్తర ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షులు మాత్రమే కాదు, అందులో భాగస్వాములు... గుత్తా జవహరీబాయి, రావూరి మనోరమ, ఏటుకూరి కృష్ణమూర్తి. 'స్వరాజ్యం మా జన్మహక్కు.' అని నినదించి జైలుకు వెళ్లిన, ఆ ముగ్గురు స్వాతంత్ర్య సమరయోధులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నవ్య' పలకరించింది.

ఆ త్యాగాలకు ఏదీ విలువ?

రహస్యంగా పత్రికలు బట్వాడా చేశా...

- ఏటుకూరి కృష్ణమూర్తి, 104 ఏళ్లు

"సామాజిక మార్పును కోరే కమ్యూనిస్టులే కలసి పని చేయలేకపోతున్నారు. ఇక సామాన్యులు ఐకమత్యంతో ఉండాలని కోరుకోవడం అత్యాశ అవుతుందేమో. గుంటూరు టౌన్ హైస్కూల్లో ఎస్ఎల్‌సీ చదువుతున్న రోజుల్లో 'క్విట్ ఇండియా' ఉద్యమానికి మద్దతుగా మేము నిరసన సభ నిర్వహించాం. కొందరు స్నేహితులం కలసి లాలాపేట పోలీస్ స్టేషన్‌మీద జాతీయ జెండా ఎగరేశాం. దాంతో పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి గుంటూరు సబ్ జైలులో నిర్బంధించారు. మాకు సంఘీభావంగా స్థానికులు పెద్ద సంఖ్యలో పరామర్శకు వస్తుండడంతో... మమ్మల్ని బాపట్ల, మంగళగిరి... అలా రకరకాల ప్రదేశాలు తిప్పారు. మేము నాలుగు నెలలకు పైగా జైలు జీవితం గడిపాం. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారి మనుమలు నాకు మంచి స్నేహితులు. వారి ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ణి. మరోవైపు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు లాంటి నాయకులను కలిసేవాణ్ణి.



ఆర్మీలో తిరుగుబాటు...

మా బాబాయి ఏటుకూరి జోగిరాజు సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేనూ జాతీయోద్యమంలోకి వెళ్లాను. విజయవాడ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ 'స్వతంత్ర భారత్' పత్రిక ప్రచురించేది. ఆ పత్రికను గుంటూరులోని జాతీయోద్యమ నాయకులకు పంచే బాధ్యత నాది. అలా రహస్యంగా చాలాకాలం ఆ పత్రికల్ని బట్వాడా చేశాను. కొన్నాళ్లకు 'బ్రిటిష్ - ఇండియా ఆర్మీ'లో చేరాను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రాయల్ ఇండియన్ నేవీ సైనికులు తిరుగుబాటు ప్రారంభించారు. వారికి మద్దతుగా నేనూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నాను. మమ్మల్ని అరెస్టు చేసి, లాహోర్ జైల్లో కొన్నాళ్లు నిర్బంధించారు. దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత మమ్మల్ని విడుదల చేశారు. ఆ వెంటనే ఆంధ్రా రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో చేరాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నావంతుగా సహకారం అందించాను. ప్రస్తుతం స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. రోజూ దినపత్రికలే నా కాలక్షేపం."

అమ్మతో కలసి జైలుకెళ్లాను

- రావూరి మనోరమ, స్వాతంత్ర్య సమరయోధురాలు, 98 ఏళ్లు

"సొంత గొడవే కానీ స్వాతంత్ర్యోద్యమ విలువలు ఈనాడు పట్టినదెవరికి? ఆనాడు అంతా ఒక్కటై దేశంకోసం పోరాడాం. ఈనాడు ఎవరికి వారు గొప్పగా బతకాలని ప్రతిఒక్కరూ ఆరాటపడుతున్నారు. వ్యక్తిగత స్వార్థం పెరిగింది. మనం ఇవాళ అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు తమకు పుట్టుకతోనే వచ్చినవేనన్నది ఈ తరం అభిప్రాయం. అవి ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించాయన్న కనీస స్పృహ, ఆలోచన నేటి యువతీ, యువకుల్లో లేకపోవడం బాధాకరం. ఉద్యోగరీత్యా ఎన్నో మంచి అవకాశాలను సునాయాసంగా వదిలి జాతీయోద్యమానికి అంకితమయ్యారు మా నాన్న గోపరాజు రామచంద్రరావు (గోరా). సమాంతరంగా ఆంధ్ర దేశంలో కుల నిర్మూలనోద్యమానికి నాయకత్వం వహించారు. నాస్తికోద్యమంలో ఆయనకు శిష్యుడైన రావూరి అర్జునరావుతో నాకు వివాహం జరిపించి గొప్ప ఆదర్శవాదిగా నిలిచారు. ఇప్పుడు ఆ నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీ సమాజంలో పెద్దగా కనిపించడం లేదు.

క్విట్ ఇండియా పోరాటం...

ఒక్క స్వాతంత్ర్య పోరాటమే కాదు, సామాజిక మార్పు కోసం మా నాన్న తలపెట్టిన ప్రతి సంఘ సంస్కరణ ఉద్యమంలో అమ్మ సరస్వతీ గోరాతో పాటు మేమంతా పాల్గొన్నాం. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో విజయవాడలోని ఒకచోట అమ్మ, మా మేనత్త సామ్రాజ్యంతో పాటు నేను, మరి కొంతమంది మహిళలం సమావేశమయ్యాం. అప్పుడు నా వయసు 14 ఏళ్లు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ ర్యాలీకి అలా కదిలామో లేదో... మమ్మల్ని పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ సబ్ జైలులో కొన్ని రోజులు నిర్బంధించిన తర్వాత... మమ్మల్ని రాయవెల్లూరు జైలుకు తరలించారు. కారాగారం అనే మాటే గానీ... ఆట, పాటలతో చాలా సందడిగా ఉండేది. ఒకరితో ఒకరు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో మెలిగేవాళ్లు. జైలర్లు కూడా మమ్మల్ని చాలా గౌరవంగా చూసేవారు. ఆ ఆరునెలల జైలు జీవితం మరచిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది.

మహాత్ముడు నిర్ణయించిన ముహూర్తం...

అర్జునరావుతో నాకు వివాహం నిశ్చయించిన తర్వాత ఆ విషయాన్ని గాంధీగారికి మా నాన్న చెప్పారు. బులుసు సాంబమూర్తి గారి ద్వారా నా ఇష్టాయిష్టాలను తెలుసుకున్న తర్వాత... సేవాగ్రామ్‌లో తన చేతుల మీదుగా మా పెళ్లి జరిపిస్తానని మహాత్మా గాంధీ మాట ఇచ్చారు. అయితే... రెండేళ్లు ఆగమన్నారు. నాకు తూర్పుగోదావరి జిల్లాలోని కస్తూర్బా ఆశ్రమంలో జీవన నైపుణ్యాల శిక్షణ ఇప్పించాల్సిందిగా ఆదేశించారు. అర్జున్‌రావును తన వెంట వార్ధాకు తీసుకువెళ్లారు. ఏడాది తర్వాత ఒక రోజు... 1948, మార్చి 13న మా వివాహానికి మహాత్మాగాంధీ ముహూర్తం ప్రకటించారు. అంతా సవ్యంగా సాగుతోందని అనుకుంటున్న సమయంలో... ఆ ఏడాది జనవరి 30న గాంధీ హత్యకు గురయ్యారు. బాపూజీ లేకపోయినా, ఆయన నిర్ణయించిన ముహూర్తానికి సేవాగ్రామ్‌లోని కస్తూర్బా కుటీరం దగ్గర ఆనాటి దేశ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ లాంటి మహనీయుల సమక్షంలో... అర్జునరావు, నేను నూలుదండలు మార్చుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాం. అతిథులకు వేపిన వేరుశెనగపప్పు, బెల్లం పంచారు.

లోక్‌నాయక్ పరామర్శ...

వివాహానంతరం కృష్ణాజిల్లా వానపాములలో కొన్నాళ్లు ఉన్నాం. ఆ సమయంలో నా యోగక్షేమాలు తెలుసుకోవడంకోసం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణగారు ఆ ఊరు వచ్చారు. గ్రామంలోని దళితవాడలో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి మెచ్చుకొన్నారు. తర్వాత 1960 నుంచి నలభై ఏళ్లకు పైగా గుడివాడలో 'అంబేద్కర్ హరిజన బాలికా వసతి గృహం' నడిపాం. వారందరికీ నేనే స్వయంగా వండి వడ్డిస్తే, అమ్మాయిల చదువు బాధ్యతను అర్జునరావు చూసుకున్నారు. అలా ఎంతో మంది నిరుపేద అమ్మాయిలకు తల్లిదండ్రులుగా మారి, చేతనైన సాయం అందించడానికి ప్రయత్నించాం. ఒంట్లో ఓపికున్నంత కాలం పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని, నాస్తికవాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాం. ఇప్పుడు మా పిల్లలు మిలావ్, చునావ్, సాదిక్, పవర్, అమ్మాయి నూయజ్ కలసి 'మార్పు' ట్రస్ట్ ద్వారా కొన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు

- గుత్తా జవహరి బాయి, 102 ఏళ్లు

"పెద్ద వయసు వల్ల కాలు బయట పెట్టలేకపోయినా, బయట ఏం జరుగుతోందో నాకు తెలుసు. టెలివిజన్‌లో ముఖ్యమైన వార్తలు ప్రతిరోజూ తప్పనిసరిగా చూస్తాను. నేటి రాజకీయాలు బాగోలేవు. అంతా స్వార్థం, అవినీతి, నిలకడలేనితనం. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు అయినా... ఈ దేశంలో ఇంకా కూడు, గూడులేనివారు ఎంతోమంది ఉన్నారంటే, సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదనే కదా అర్థం! ఏమయ్యాయి ఆనాటి స్వాతంత్ర్యోద్యమ ఆశలు, ఆకాంక్షలు? జాతీయోద్యమంలో మా కుటుంబం మొత్తం పాల్గొని జైలుకు వెళ్లింది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కారణంగా నా భర్త గుత్తా సుబ్రహ్మణ్యం సోదరులు రామానుజయ్య, రాఘవయ్య, చలమయ్య, మా ఆడపడుచు రాజారత్నం, నా పెద్ద తోటి కోడలు సుందరమ్మ... వీరంతా జైలు శిక్ష అనుభవించారు. సుందరమ్మ అయితే విష జ్వరంతో బాధపడుతూ రాయవెల్లూరు జైలులోనే మరణించింది. 'బ్రిటిష్ ప్రభుత్వం నశించాలి', 'స్వాతంత్ర్యం కావాలి' అని రోడ్డుమీద నినాదాలు చేసినందుకు నన్నూ అరెస్టు చేసి, కొద్దిరోజులు జైల్లో ఉంచారు.

నేతాజీకి మా నాన్న స్నేహితుడు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు మా నాన్న గుంటూరు సుబ్బారావు మంచి స్నేహితుడు. కోల్‌కతా ఒరియంటల్ కాలేజీలో వారిద్దరికీ పరిచయం. వారిమధ్య చాలాకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచాయి. నేతాజీ స్ఫూర్తితో మా నాన్న కూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. నాన్నకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సత్సంబంధాలున్నాయని తెలిసి పోలీసులు చాలారోజులు ఆయనను వెంటాడారు. అటు నా పుట్టింటివారు, ఇటు మెట్టినింటి వారు స్వాతంత్ర్యోద్యమంతో పాటు సంఘ సంస్కరణోద్యమంలోనూ భాగమయ్యారు. ఇప్పుడు ఆ విలువలను కొనసాగించడానికి యువత ముందుకు రావాలి. మహనీయుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి."

● సాంత్వన్, ఫొటోలు: హరిప్రేమ్

సాగర్‌కు మరింత పెరిగిన వరద

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26గేట్ల ద్వారా నీటి విడుదల



మూసీ ప్రాజెక్టు 7క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న వరద నీరు

నాగార్జునసాగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌కు ఎగువ నుంచి వరద రాక మరింతగా పెరిగింది. దీంతో సాగర్ 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం నుంచి 18గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు బుధవారం తెల్లవారుజాము నుంచి ఎగువ నుంచి వరద రాక పెరగడంతో రెండు గేట్లను పెంచి 20 గేట్లు, ఉదయం 9 గంటలకు 4గేట్లను ఎత్తి మొత్తం 24గేట్లు, 10గంటలకు మరో రెండు గేట్లనుఎత్తి మొత్తం 26 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 588.90 అడుగులకు చేరుకుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు(312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 588.90 అడుగులుగా (308.7614 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 4,050క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 2,557 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,339 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కుల నీటిని, 26 క్రస్ట్ గేట్లల్లో 4 క్రస్ట్ గేట్లను 10అడుగుల మేరకు, 22క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరా ఎత్తి 2,34,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,71,596 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 2,30,540 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది. వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు.

మూసీ ఏడు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి: హైదరాబాద్‌తో పాటు మూసీ ఎగువ పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మూసీ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టుకు 6,477క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా ప్రాజెక్టు 7గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 14వేల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 645అడుగులు(4.46టీఎంసీలు) కాగా ప్రస్తుత నీటిమట్టం 642.90అడుగులు(3.91టీఎంసీలు)గా ఉంది. కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టుకు 71.30క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఆయకట్టు రైతుల ఆనందం

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి అలుగుపోస్తోంది. కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి మూసి నది ఫీడర్ ఛానల్ ద్వారా శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులకు గాను 21అడుగులు నీటిమట్టం చేరి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిగా నిండి అలుగు పోస్తుండటంతో ఆయకట్టు రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వరద పోటెత్తి..

● ఉమ్మడి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షం ● ఉప్పొంగుతున్న మూసీ పరివాహకం ● పలుచోట్ల నిలిచిన రాకపోకలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం వర్షం కురిసిన వర్షానికి పలుచోట్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుతున్నాయి. కొన్ని చోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.



అడవిదేవులపల్లిలో లోలెవల్ వంతెనపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో కాలినడకన దాటుతున్న ప్రయాణికులు



పాలకవీడు మండలం బాపనకయ్య వాగు ఉధృతి

బీబీనగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మూసీలో వరద ప్రవాహం కొనసాగుతోంది. వర్షాలకు మూసీలో వరద ఉధృతి కొనసాగుతోంది. హైదరాబాద్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి జలాశ యాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నుంచి దిగువనున్న మూసీకి నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం కురిసిన వర్షాలకు బుధవారం ఉదయం బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి- జూలూరు మధ్యలో లెవల్ బ్రిడ్జిపై నుంచి రెండు అడుగుల ఎత్తు మేర మూసీ వరద నీరు ప్రవహి స్తుంది. దీంతో అధికారులు ఆ మార్గంలో రాకపోకలు కొనసాగించకుండా ఇరువైపుల బారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బందిని కాపలా ఉంచారు.

గుండెబోయినగూడేనికి నిలిచిన రాకపోకలు

పాలకవీడు: సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుండెబోయినగూడెం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి వరద నీరు గ్రామంలోని చేరింది. బాపనకయ్య వాగు లోలెవ్ బ్రిడ్జి మీదుగా వరద నీరు ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి మూడు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతుండడంతో పులిచింతల ముంపు గ్రామమైన గుండెబోయినగూడెంలోకి నీరు చేరింది.

ఎర్రవాగు బ్రిడ్జిపై భారీ వరద

చింతలపాలెం: భారీ వర్షాలకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరద నీరు బ్రిడ్జిలు, రోడ్లపై నుంచి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షంతో చింతలపాలెం మండలంలోని జగ్గయ్యపేట నుంచి దొండపాడు వెళ్లే రోడ్డుపై ఎర్రవాగు వద్ద నిర్మించిన బ్రిడ్జిపై భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మండలంలోని దొండపాడు గ్రామంలో దొండపాడు, జగ్గయ్యపేట రోడ్డు బ్రిడ్జి, బైపాస్ రోడ్డు బ్రిడ్జిపై ఎర్రవాగు నీటి ప్రవాహాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఎర్రవాగు వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమతం చేయాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టేందుకు జడ్పీహెచ్ఎస్‌లో క్యాంపు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. నీరుపొంగి ప్రవహించి రోడ్డు మీదకి రాకుండా బ్రిడ్జివద్ద నీరు ఆగకుండా బయటకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 12గేట్ల ద్వారా పులిచింతల నీటిని విడుదల చేస్తున్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాల్వ, వరద కాల్వలకు నీటి విడుదలను బుధవారం సాయంత్రం నిలిపివేశారు. సాగర్ ఎడమ కాల్వకు వానాకాలం పంటల సాగు నీటి అవసరాల కోరకు గత నెల 26వ తేది నుంచి నీటి విడుదల ప్రారంభించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయకట్టులో రైతులకు నీటి అవసరం లేనందున ఎడమ కాల్వ, వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అలాగే కుడి కాలువకు నీటి విడుదలను తగ్గించారు.

రెండు రోజులుగా వీడని వర్షం

కేతేపల్లి: వర్షం ధాటికి నల్లగొండ జిల్లా కేతేపల్లిలోని జాతీయ రహదారికి ఇరువైపులా గల సర్వీసు రోడ్లపై నీరు నిలిచింది. మండలంలోని ఇనుపాముల గ్రామంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించిన అండర్ పాసింగ్ వంతెన కింద పెద్ద ఎత్తున వర్షం నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ అండర్‌పాస్ వంతెన కింద నుంచి నకిరేకల్ పట్టణానికి వెళ్లే కేతేపల్లి, కొర్లపహాడ్, ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, సూర్యాపేట, నకిరేకల్ పట్టణాల మధ్య నడిచే ప్యాసింజర్ ఆటోలు హైవే మీదుగా ప్రయాణించి నకిరేకల్ శివారులోని తిప్పర్తి రోడ్డు మీదుగా వెళ్లారు.




దామరచర్ల శివారు కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న నీరు



మత్తడి దూకుతున్న తుమ్మలపెన్‌పహాడ్ పెద్ద చెరువు



వర్షానికి పారుతున్న దేవరకొండ మండలంలోని తాటికోల్ వాగు



వరద నీటితో నిండిన అంబభవాని పంపు హౌస్

పొంగిపొర్లుతున్న మూసీ నది

వలిగొండ: యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మూసీనది పొంగిపొర్లుతోంది. సంగెం పరిధిలోని భీమలింగం వద్ద ఉన్న కల్వర్టుపై నుంచి అధికారులు జేసీపీతో గుర్రెపు డెక్కను తొలగించారు. దీంతో వరద నీరు కల్వర్టు కింది నుంచి ప్రవహించడంతో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాకపోకలకు అనుమతించారు. బ్రొద్దటూరు వర్కట్‌పల్లి, గ్రామాల మధ్య మూసీ ఉధృత్తంగా ప్రవహించడంతో రాకపోకలను నిలిపివేశారు.



వలిగొండలో ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

ప్రాజెక్టులకు జలకళ

దేవరకొండ: దేవరకొండ డివిజన్‌లో ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంది. పెండ్లిపాకల, డిండి ప్రాజెక్టులు, గొట్టిముక్కల రిజర్వాయిర్‌లోకి నీరు వచ్చి చేరింది. గొట్టిముక్కల రిజర్వాయిర్ రెండు గేట్లు ఎత్తినీటి విడుదల చేసి మూసివేశారు. వరదనీరు కొండభీమనపల్లి ప్రాజెక్టులోకి చేరుకుంటుంది. శ్రీశైలం నుంచి నీటి విడుదల చేస్తుండడంతో కృష్ణా పరివాహక ప్రాంతమైన నేరడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీకి వరద నీరు పెరిగింది. పెద్దమునిగల్లో 181.55కోట్లతో నిర్మిస్తున్న అంబభవాని ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వరదనీటితో నిండంతో పనులు నిలిచిపో యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఎగువ భాగన వర్షాలు కురవడంతో దేవర కొండ మండలం తాటికోల్, మైనంపల్లి, వాగులు పారుతున్నాయి.

పొంచిఉన్న ప్రమాదం..

శాలిగౌరారం: వర్షాలకు శాలిగౌరారం ప్రాజెక్టు కట్టకు రెండు చోట్ల గుంతలు పడ్డాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీరు చేరడంతో కట్ట తెగే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కట్టకు ఆరు నెలల క్రితం కొద్దిగా వర్రెలు పడినప్పుడు పట్టించుకో కపోవడంతో భారీ వర్షాలకు కట్టపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయని రైతులు చెబుతున్నారు.



ప్రాజెక్టు కట్టపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలు

సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. నాయకులు మంచాల మధు, యాదగిరి ఉన్నారు.

కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి

వలిగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కుమ్మరులు రాజకీయంగా ఎదగాలని జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంగా ఉండాలని సూచించారు. గ్రామ దేవతల వద్ద పూజారులుగా కుమ్మరులు ఉన్నందుకు ఎంతో గర్వించతగ్గ విషయమన్నారు. కుమ్మరులను బీసీ -ఏ లోకి మార్చే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

మండల ప్రత్యేకాధికారిగా జానయ్య



తుర్కపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పశు సంవర్థక శాఖాధికారి పి. జానయ్య తుర్కపల్లి మండల ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రత్యేకాధికారిగా పనిచేసిన మోతీలాల్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నియమితులయ్యారు.

గుండెపోటుతో బ్యాంక్ ఉద్యోగి మృతి

తుర్కపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్‌బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)లో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా(45) గుండె పోటుతో బుధవారం ఉదయం మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా కేంద్రానికి చెందిన షేక్ ఖాజా ఏడు నెలల క్రితం తుర్కపల్లి ఎస్‌బీఐకి బదిలీపై వచ్చారు. మండల కేంద్రంలో అద్దె ఇంట్లో ఉంటూ ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారు జామున చాతిలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా కారులోంచి దిగుతుండగానే కుప్పకూలాడు. అతన్ని స్థానికులు వెంటనే భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

రోడ్డుపై గుంతలను పూడ్చరూ..



చౌటుప్పల్‌లోని వలిగొండ వెళ్లే రోడ్డులో ఏర్పడిన గుంత

భువనగిరి రూరల్/ భూదాన్‌పోచంపల్లి/ చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారులు గుంతలమయంగా మారాయి. భువనగిరి మండలం అనాజీపురం నుంచి బీబీనగర్ మండలం జంపల్లికి వెళ్లే ప్రధాన అంతర్గత రహదారి పూర్తిగా ధ్వంసమవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనాదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా అనాజీపురం నుంచి రెడ్డినాయక్ తండా, మీట్ తండా, బొల్లేపల్లి గ్రామాలకు ఈ రహదారి గుండానే వాహనాదారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాగా రెడ్డినాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మీట్ తండా శివారులో బొల్లేపల్లి కాల్వలోని మూసి నీరు పొంగిపొర్లడం, అకాల వర్షాలతో ఈ రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ఈ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

● భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామ శివారులో, ధర్మారెడ్డిపల్లి- వంకమామిడి గ్రామాల మధ్యన మెయిన్ రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను గుర్తించేందుకు స్థానికులు ఆ గుంతల్లో తాటిమట్టలను ఉంచారు. ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



భూదాన్‌పోచంపల్లి: భీమనపల్లి వద్ద, ధర్మారం-వంకమామిడి గ్రామాల మధ్య ఏర్పడిన గుంతలు



భువనగిరి రూరల్: అనాజిపురం - జంపల్లి గ్రామాల మధ్య ధ్వంసమైన రహదారి

● చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి నుంచి వలిగొండ కు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. హైవే నుంచి సుమారు 200 మీటర్ల పొడవున వర్షానికి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాలకు గురయ్యారు. ఈ రోడ్డు వెంట పాదాచారులు నడవ లేని పరిస్థితి ఏర్పడింది. ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించాలని స్థానికులు కోరుతున్నారు.

నాగులకుంటకు జల కళ



నిండు కుండలా నాగుల కుంట

చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ పట్టణం నడి బొడ్డున గల నాగుల కుంట జలకళను సంతరించుకుంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి నాగులకుంటలోకి నీరు చేరుకుంది. ఈ కుంటలోని నీటితో భూగర్భ జలాలు పెరగనున్నాయి. దీంతో కుంట చుట్టు పక్కల ఉన్న ఇళ్లలోని బోరు బావులలో నీరు పెరిగే అవకాశం ఉండడంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాగా, బుధవారం మునిసిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి నాగుల కుంట, ఊర చెరువుల వద్దకు వెళ్లి కట్టల పటిష్టతను పరిశీలించారు.

శిథిల గృహాలతో పొంచి ఉన్న ప్రమాదం



మోత్కూరులో శిథిల దశకు చేరిన ఇంటి గోడలు

మోత్కూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంతో పాటు పలు వీధుల్లో కొన్ని ఇళ్లు శిథిలమై కూలే దశలో ఉన్నాయి. ఇళ్ల యజమానులు వాటిని ఖాళీ చేసి వేరే చోట ఉంటున్నప్పటికీ, వాటిని పూర్తిగా కూల్చకుండా వదిలేశారు. భారీ వర్షాలకు అవి కూలి వీధిలో నడుచుకుంటూనో, బైక్‌పైనో వెళ్లే వారిపై పడే ప్రమాదముందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మునిసిపాలిటీ అధికారులు స్పందించి ఇళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చి కూలగొట్టించాలని, లేనిపక్షంలో మునిసిపాలిటీ వారే కూలగొట్టించి ప్రమాదాలు జరుగకుండా నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మునిసిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ మాట్లాడుతూ బుజిలాపురంలో 16 శిథిలమై ఇల్లు ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆ ఇళ్లు ఖాళీ చేయించామన్నారు. ఇళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చి, కూల్చివేయిస్తామని తెలిపారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

రామన్నపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు పరిశుభ్రతను పాటించి, జాగ్రత్త పడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల కళాశాలను, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. కళాశాలలో వంటగది, తరగతి గదులు, నీటి ట్యాంకులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రాములు, ఎంపీవో రవూఫ్‌అలీ, ప్రిన్సిపాల్ రాజు, కార్యదర్శి రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

లోక కల్యాణార్థమే శివలింగాల ప్రతిష్ఠాపన



రమణేశ్వరంలో హోమ పూజలు చేస్తున్న సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరి రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): లోక కల్యాణార్థమే శతరుద్ర శివలింగాలను ప్రతిష్ఠిస్తున్నట్లు సిద్ధగురు రమణానంద మహర్షి ఉద్ఘాటించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులోని రమణేశ్వరంలో మంగళవారం రమణానంద ఆధ్వర్యంలో ప్రపంచంలోనే మొదటి సారి శివశక్తి శిర్డీసాయి అనుగ్రహ పీఠంలో 7రోజుల పాటు శతరుద్ర శివలింగాల ప్రతిష్ఠాపన చేపడుతున్నట్లు తెలిపారు. శుక్ల యజుర్వేదంలోని 66 మంత్రాలతో ఉన్న రుద్రుని నామాలతో ధ్యానం , గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రాశనం తదితర హోమ పూజలు నిర్వహించి 100 శివలింగాల ప్రతిష్ఠాపనకు స్వీకారం చుట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మోటకొండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగదివ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరో రెండు, మూడు రోజులు భారీ వర్షలు ఉన్నందున రైతులు, ప్రజలు అత్యవసర సమయంలో తప్ప వర్షాల సమయంలో బయటకు రావద్దని అన్నారు.

రామన్నపేట: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ డి.నాగరాజు కోరారు. నీటితో నిండే లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దని, పొంగి పొర్లే కాల్వలు, వంతెనలు దాటవద్దని సూచించారు. అత్యవసరమైతే 100, 112 గానీ, 8333068536 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్‌ఐ నాగరాజు మండల ప్రజలను కోరారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు

గుండాల/ వలిగొండ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన చుక్క చిలుకమ్మకు చెందిన పెంకుటిల్లు కూలింది. ఎంపీడీవో దేవేందర్‌రావు కూలిన ఇంటిని పరిశీలించారు. వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో వేముల లక్ష్మమ్మ ఇల్లు గోడలు తడిసి బుధవారం పాక్షికంగా కూలింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే బాధితురాలిని అదే గ్రామంలో ఉన్న తమ బంధువుల ఇంటికి తరలించారు. పరిశీలించిన అనంతరం బాధితురాలిని ఆదుకుంటామని తహసీల్దార్ దశరథ తెలిపారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి



మోత్కూరు: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి

మోత్కూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని మోత్కూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి కోరారు. బుధవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నిరోధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.పరశురాములు, ఎక్సైజ్ ఎస్‌ఐ క్రాంతికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కడారు నర్సింహారెడ్డి, యాంటీ డ్రగ్స్ స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్.లింగస్వామి, కన్వీనర్ సిహెచ్. అంజయ్య, లెక్చరర్లు వై.నర్సిరెడ్డి, ఎ.హరికృష్ణ పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రావు , ఎంపీవో సలీం, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంపీవో కేథారీశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కాలేజీలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ బి.సురేష్‌రెడ్డి, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, శివశంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయివర్థన్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌కుమార్, వెంకటేశం, రేణుకాదేవి, స్వాతి పాల్గొన్నారు.

ఆలేరు: ఆలేరులోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిఐ దీపిక, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్మోహన్, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ రాజారాం, పి. వెంకటేశ్వర్లు, విఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాల మయ్యప్ప, వైస్ ప్రిన్సిపల్ రాజు పలువురు లెచ్చరర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్ : స్థానిక మునిసిపల్ కార్యాలయం ఆవరణలో మునిసిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఆర్‌వో శ్రీధర్‌రెడ్డి, అకౌంటెంట్ వరలక్ష్మి, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్ పాల్గొన్నారు.

అమెరికాతో వ్యవసాయ వాణిజ్యాన్ని రద్దు చేసుకోవాలి



ఆలేరులో ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తుర్కపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. అమెరికా ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు మన దేశం మీద రోజుకో పద్దతిన సుంకాలు విధిస్తూ తన పెత్తనాన్ని చెలాయిస్తోందని విమర్శించారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్‌నకు దేశ ప్రధాని మోదీ దాసోహం కావద్దని, ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దన్నారు. అంతకు ముందు సీపీఎం నేత సీతరాం ఏచూరి జయంతిని నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు దార్ల దుర్గయ్య, కొక్కొండ లింగయ్య,తలారి మాతయ్య, గడ్డమీది నర్సింహ, వెంకటేశం, కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: భారత్ అమెరికాకు తలొగ్గి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకోవడం దేశ ప్రజా వ్యతిరేక చర్యలో భాగమేనని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.జనార్థన్ అన్నారు. భారత్ బహుళజాతి కంపెనీలకు లొంగడాన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా శ్రామిక సంఘం తలపెట్టిన పిలుపులో భాగంగా బుదవారం ఆలేరులో అఖిల భారత రైతు కూలి సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న బహుళజాతి కంపెనీల అనుకూల విధానాలతో దేశంలో వ్యవసాయం రంగం తీవ్ర సంక్షోభంలో పడుతుందని అన్నారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసి ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, శ్రీనివాస్, రాజయ్య, బర్మబాబు, బాలమల్లేష్, మార్కండయ మురళి, సిద్దులు నర్సయ్య, కొమరయ్య, కట్ట సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేలు

మోత్కూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే సామేలు అన్నారు. మోత్కూరు మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన పోచం యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, యాదగిరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మార్కెట్ డైరెక్టర్లు పోచం జగన్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఆర్ఐ పోచం నారాయణ, నాయకులు పోచం బిక్షపతి, పోచం కన్నయ్య, పోలినేని స్వామిరాయుడు, ఎండి.మజీద్, కూరెల్ల శ్రీరాములు, మెంట నగేష్, మందుల సురేష్, బందెల రవి, ఎస్.పాండు పాల్గొన్నారు.

యాదగిరిపల్లి ప్రజల పదేళ్ల స్వప్నం సాకారం



ప్రభుత్వ విప్ అయిలయ్య ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

యాదగిరిగుట్ట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి సీసీరోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంత వాసుల పదేళ్ల స్వప్నం సాకారమైందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బరిగె రాంచంద్రం, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతిగౌడ్ తెలిపారు. బుధవారం యాదగిరిపల్లి చౌరస్తావద్ద విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి యాదగిరిపల్లి ప్రజలు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గాంధీనగర్ నుంచి యాదగిరిపల్లి చౌరస్తా వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై, ప్రతినిత్యం గుంతలతో ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 10 సంవత్సరాల నుంచి ఆరోడ్డు వెంట వెళ్లి ప్రయాణికులు, ప్రజలు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని అన్నారు. ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగానే సుమారు కోటి రూపాయల వ్యయంతో కిలోమీటటున్నర దూరం డబుల్ సీసీరోడ్డు నిర్మాణం చేయించి ప్రజల కష్టాలను తొలగించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, గుండు నర్సింహగౌడ్, మొలుగు నర్సింహ, ఆకుల గణేష్, బూడిద మధు, బూడిద భాస్కర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

'మోత్కూరును నియోజకవర్గ కేంద్రం చేయాలి'

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 2026లో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూరు మండలాన్ని నియోజక వర్గ కేంద్రంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వి.లావణ్య కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిమెల నర్సయ్య, శివార్ల శ్రీనివాస్, నిలిగొండ మత్స్యగిరి, తొగిటి మనోహరచారి, కొయ్యలకారి జహంగీర్, గొలుసుల శ్రీనివాస్, కోల మహేష్, రాయిపల్లి మాజీ ఎంపిటీసీ జెట్ట అరుణ, సత్తయ్య పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

మోత్కూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన గీతకార్మికుడు బుర్ర యాదయ్య కల్లు గీయడానికి బుధవారం తాటి చెట్టు ఎక్కి ప్రమాద వశాత్తు జారి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే చికిత్స నిమిత్తం అతన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

అడ్డగూడూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు మంగళవారం రాత్రి మండలంలోని కంచనపల్లిలో ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చేడే చంద్రయ్య ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి చేడే నగేష్, నాయకులు కిషోరు, బెల్లి శ్రీకాంత్, వినయ్, మధు, ప్రణయ్, సంతోష్, శివ, బన్ని పాల్గొన్నారు.

జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి



భువనగిరి రూరల్: బస్వాపురంలో తిరంగా యాత్రలో మాట్లాడుతున్న సురేశ్ రెడ్డి, మెరుగు మధు

భువనగిరి రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రతీ పౌరుడు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ప్లాస్మా జిల్లా మాజీ అధ్యక్షుడు మెరుగు మధు, బీజేపీ మండల అధ్యక్షుడు చీర్క సురేశ్ రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా యాత్ర జాతీయ జెండా వితరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పడమటి మాణిక్యం రెడ్డి, నాగు వినోద్, మాటూరి అనిల్ గౌడ్, క్యాసాని శ్రీనివాస్, గజ్జి నరేశ్ యాదవ్, సిద్దు గౌడ్, బూర్గు మణికంఠ, సాధునేని ఉపేందర్, శ్రీనివాస్, బాలస్వామి, విష్ణు, గణేశ్ పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి, ఏలె చంద్రశేఖర్, నాయకులు బోళ్ల సుదర్శన్, జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మీ, నాయకులు తనీషా, ఆనంద్ శ్రీనివాస్, రాములు, నాగరాజు, లింగస్వామి, అమరేందర్, అంజమ్మ, నర్సింహ తదిరతులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

చౌటుప్పల్ టౌన్ : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాలను ఎగుర వేసి దేశ భక్తిని చాటాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మద్దతుగా నిలవాని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, మండల అధ్యక్షుడు పబ్బు వంశీ, నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, జి. సురేందర్ రెడ్డి, పి.శ్రీధర్ బాబు, కే.గోవర్థన్‌రెడ్డి, ఆలె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పొడిగింపా.. ప్రత్యేక పాలనా?

(5వ పేజీ తరువాయి)

ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల సిఫారసులతో కమిటీలను నియమిస్తారు. ఈ కమిటీల్లో పార్టీకోసం కృషి చేసేవారికి ప్రాధాన్యం ఇస్తారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు మొదట నామినేటెడ్ పద్ధతిలోనే నియమిస్తున్నాయి. ప్రభుత్వం సహకార సంఘాల్లోనూ ఇదే పద్ధతిని అనుసరించే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

సహకార చట్టంలోనే సాధ్యమేనా

నామినేటెడ్ విధానంతో ఎన్నికల వ్యయాన్ని తగ్గించుకోవడంతోపాటు ప్రభుత్వ అనుకూల వర్గాలకు చెందిన వారికి పదవులను కట్టబెట్టే అవకాశం ఉంటుందని చర్చ సాగుతోంది. అయితే సహకార చట్టం ప్రకారం ఇది ఎంతవరకు సాధ్యం అన్నది యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సహకార చట్టాలను అధ్యయనంచేసి, నామినేటెడ్ విధానంలో ఎంపిక చేసే అవకాశాలపై అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. న్యాయపరంగా ఎలాంటి చిక్కులు రాకుండా ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం.